శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జిల్లాలో ప్రారంభమైన ధాన్యం కొనుగోలు



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలో ఈ సంవత్సరం ఖరీఫ్, రబీ పంట కాలంలో జిల్లా రైతాంగం వరి పంటలను విరివిగా పండించడం వలన ధాన్యం సహకరించేందుకు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఎప్పటి లాగానే విస్తృతమైన ఏర్పాటు గావించిందని జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ తెలిపారు. జిల్లా మొత్తం 2,82,335 ఎకరాలలో 8,39,948 టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలోని జిల్లాలోని 4 డివిజన్‌లలో కలిపి 124 ధాన్య సేకరణ కేంద్రాలను 255 రైతు భరోసా కేంద్రాలలో ఫిబ్రవరి 15వ తేదీ నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఈ పంట కాలంలో గ్రేడ్ ఎ రకం ప్రభుత్వం ఈ పంట కాలాలలోకి గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలు ఒక్కటికి రూ. 2060, సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2040 నిర్ణయించబడిందన్నారు. ఈ సందర్భంగా ధాన్య సేకరణకు సంబంధించి జిల్లాలోని రైతు సంఘాల పేదలతోనూ, రైస్ మిల్లర్ల సంఘాలతోనూ ఉమ్మడి సమావేశం నిర్వహించి అందరికీ అభిప్రాయాల ప్రకారం ధాన్యం సేకరణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. దళారులు, మధ్యవర్తులను నమ్మి రైతులెవ్వరూ మోసపోకూడదన్నారు. తాము కష్టించి పండించిన పంటలను సేకరణ కేంద్రం ద్వారా నిర్ణయించి సరైన మద్ధతు ధరలు పొందాలని కోరారు. అయితే రైతులందరూ కూడా ముందుగా తమకు సంబంధించిన పంట వివరాలను సమీప రైతు భరోసా కేంద్రాల్లో అమలు చేసుకుని తమ ధాన్యం విక్రయించుకునేందుకు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయబడుతుందని, లేనిచో రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు లోబడి మెరుగుపరచి సిద్ధం చేసి, ఒక వేళ రైతు గోనె సంచులు కానీ, హమాలీలు కానీ రవాణా ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆ పైకము నేరుగా రైతు ఖాతాలోకి ధాన్యం సొమ్ముతో సహా 21 రోజుల్లో చెల్లించబడుతుందని తెలియజేస్తున్నామని, కావున జిల్లాలోని రైతులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, తమ ధాన్యాన్ని దళారులు కాకుండా ధాన్య సేకరణ కేంద్రాల్లో విక్రయించుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు.

## శ్రీసిద్దేశ్వరస్వామి ఆలయ విగ్రహప్రతిష్ట



**ఉదయగిరి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెం ప్రాజక్టు మీద వెలసియున్న శ్రీసిద్దేశ్వరస్వామి ఆలయ విగ్రహాప్రతిష్టకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పి.చెంచలబాబుయాదవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తన తండ్రిపేరుమీదున్న గండిపాళెం ప్రాజక్టకు శివరాత్రి పర్వదినాలలో ఆదేవదేవుని పూజించుకునే బాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గండిపాళెం ప్రజలలో తనకు ఉన్న అభిమానాన్ని ఎన్నటికి మరవలేనని తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం గండిపాళెం గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని శివరాత్రికి ఏర్పాట్లు చేసిన గండిపాళెం గ్రామ పెద్దలను అభినందించారు. ఈకార్యక్రమంలో అడుసుమల్లి సుబ్బయ్య, అడుసుమల్లి వెంకటేశ్వర్లు, రెడ్డి బత్తిన అంకయ్య, మండల కన్వీనర్ బయ్యన్న, గండిపాళెం తెలుగుదేశం నాయకులు నరసింహులు, శివా, తదితరులు పాల్గోన్నారు.

## ఆచార వ్యవహారాలు తెలపండి

**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ విజయవాడ వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివసిస్తున్న యలవ, పెరిమాళ్లె కల్లార్ కులాలకు సంబంధించి వివిధ కులాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించవలసినదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యలవ, పెరిమాళ్లె కల్లార్ (తేవర్) కులానికి చెందిన వారు ఎవరైనా నెల్లూరు జిల్లాలో నివసిస్తున్న వారు సంబంధిత తహసీల్దారును కలిసి తమ ఆచార వ్యవహారముల గురించి 22.02.2023 లోగా తెలియజేయాలన్నారు.

## కుటుంబ నియంత్రణపై శిక్షణ

**నెల్లూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని దర్గామిట్టలో ఉన్న ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కళాశాలలోని సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి మెటర్నటీ విభాగంలో కుటుంబ నియంత్రణ శిక్షణా తరగతులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య గురువారం ప్రారంభించారు. ఇందులో ఇందులో ఇనమడుగు, కొండాపురం పిహెచ్‌సిలలోని సిబ్బందికి అర్బన్ ఎఫ్‌డబ్ల్యూ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై.వెంకటేశ్వర్లు కుటుంబ నియంత్రణపై ప్రజలకు వివరించాల్సిన అంశాలపై శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణలో ఎఫ్‌పి స్టాటిస్టికల్ అధికారి సహన, పిపి యూనిట్ నెల్లూరు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ధ్వజారోహణం



**బుచ్చి ఫిబ్రవరి 15ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని రామకృష్ణానగర్‌లో కొలువైవున్న శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో గురవాఉం ద్వజారోహణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తు అర్చకులు ద్వజపతాన్ని ఎగురువేశారు. అనంతరం భక్తులకు కొడిముద్దను ప్రసాదంగా అందజేశారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీభావనాబుషి భద్రావతి అమ్మవార్ల దేవస్ధానం కమీటి వారు వ్యవహారించారు. ఉదయం 10 గంటలకు అగ్రిప్రతిష్ట ద్వారతోరణపూజ, యాగశాల ప్రవేశం, చదుస్తానార్చన, మహాకుంభ ఆవాహన, నిత్యపూర్ణాహుతి, మంగళశాసనం, తీర్ద ప్రసాద వితరణ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని స్వామి వారిని దర్శించుకున్నారు.

**శేషవాహనంపైన కళ్యాణ వేంకటేశ్వరస్వామివారు**

బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో జరుగతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి శేషవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. పురవీధులలో స్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండుగగా నిరవ్హించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా చెవ్వు సంపూర్ణమ్మ కుటుంబసభ్యులు వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ కమీటి పర్యవేక్షించారు.

## 11 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేసిన పోలీసులు

**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని కావలి పోలీసులు 11 మంది రౌడీషీటర్లను గురువారం బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. కావలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 మంది, రూరల్ స్టేషన్ పరిధిలో ముగ్గుర్ని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

## టిడిపి నేతపై దాడి

**అల్లూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బీరంగుంటకు చెందిన తెలుగుదేశం పార్టీ నేత తిరుమలశెట్టి నరేంద్రపై వైసిపి నేతలు దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. అల్లూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు నరేంద్ర మాట్లాడుతూ పైడేరు వాగు వద్ద తన సొంత పొలంలో వైసిపి నాయకులు మట్టిని తరలిస్తుండగా నా పొలం వద్ద మట్టిని ఎందుకు తీస్తున్నారని అడిగినందుకు కర్రలతో గుమ్మడి సాయిచరణ్, మునికృష్ణ, తిరుమలశెట్టి సతీష్, పోకం హరిబాబునాపై విచక్షణారహితంగా దాడి చేశారని వాపోయారు. టిడిపి నాయకులు బండి శ్రీనివాసులురెడ్డి, విష్ణు, అరగల రమణయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతుల భూముల్లో మట్టిమాఫియా చేయడం దుర్మార్గమన్నారు. జెసిబిలతో రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని తరలిస్తున్నారన్నారు.

# ప్రజలకు జగన్‌పైనే నమ్మకం



**ముత్తుకూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన వల్ల ప్రజలందరూ ఆకర్షితులవుతున్నారని మంత్రి కాకిణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం వెనుక ఉన్న క్రీడామైదానంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వైసీపీ కార్యకర్తలు దిశా నిర్దేశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పధకాలు అమలు చేస్తున్నారన్నారు. నూతనంగా తయారు చేసిన కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందించి వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు మోసపూరిత మాటలు నమ్మో పరిస్థితుల్లో ప్రజలు లేరని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, మండల ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పీటీసీ బందెల వెంకట రమణయ్య, కోఆప్షన్ సభ్యులు జమీలు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టులపై జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



**అనంతసాగరం, ఫిబ్రవరి16ప్రభాతవార్త:** రాష్ట్రంలో నీటిపారుదల శాఖలో భారీ ప్రాజెక్టులపై జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. అనంతసాగరం మండలం సోమశిలోని సోమశిల జలాశయాన్ని గురువారం సిపిఐ బృందం పరిశీలించారు. తొలుత సోమశిల జలాశయంలో నీటి వివరాలను ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశరధరామిరెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వచ్చే వర్షాకాలానికి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్ట వరదలకు కొట్టుకుపోయినా దాని గురించి పట్టించుకొనకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టులను పరిశీలించి కేంద్ర ప్రభుత్వాలకు తుది నివేదికను ఇవ్వనుమన్నారు. ప్రతి ప్రాజెక్టులో సిబ్బంది కొరత ఉందని అధికారులు తమ దృష్టికి తెచ్చారన్నారు. పోలవరం ప్రాజెక్ట 2022లోపు పూర్తిచేస్తామని అప్పటి జలవనరుల శాఖామంత్రి అనిల్‌కుమార్ యాదవ్ వ్యంగ్యంగా అసెంబ్లీలో ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందని, ఇప్పటికీ పూర్తిచేయలేదన్నారు. పోలవరంకు కేంద్రం నిధులిస్తుంటే అవి పక్కదారికి మళ్ళుతున్నాయన్నారు. మూడు రాజధానులు విషయం అంతా భూటకమన్నారు. రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి రాజేంద్రనాథ్‌రెడ్డి మూడు రాజధానులపై స్పష్టమైన ప్రకటన ఇవ్వడంతో ఆయన మాటలను స్వాగతిస్తున్నా మన్నారు. అన్ని పార్టీలు అమరావతిలోనే రాజధాని ఉండాలని ఆకాంక్షిస్తుంటే వైఎస్ఆర్ ప్రభుత్వం మాత్రమే రాజధాని మార్చాలని విషయం విరమించుకోవాలన్నారు. సుప్రీంకోర్టులో ఈనెల 23న మూడురాజధానుల విషయమై విచారణ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎయుటిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, నెల్లూరు జిల్లా సిపిఐ కార్యదర్శి దామా వెంకయ్య, సిపిఐ సభ్యులు మధు, సిరాజ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల నియోజకవర్గ ఎన్నికకు నామినేషన్ ప్రక్రియ



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి రోనంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ ఎన్నికకు నామినేషన్ ప్రక్రియ మొదలైందని, ఈ నెల 23 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, 24న నామినేషన్ల పరిశీలన, 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా నామినేషన్ల ఉపసంహారణకు గడువు విధించినట్లు పేర్కొన్నారు. ఉపసంహరణ అనంతరం తుది జాబితాను ప్రచురించి మార్చి 13వ తేదీ దుయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేట, గూడూరు, నెల్లూరు, కావలి, ఆత్మకూరు డివిజన్‌లలో పోలింగ్‌కు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

## పారిశుధ్య కార్మికులకు ముఖహాజరులో మినహాయింపు ఇవ్వాలని మేయర్‌కు వినతి



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముఖహాజరు (యాప్) నుంచి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) ఆధ్వర్యంలో గురువారం ఉదయం మేయర్ చాంబర్‌లో నెల్లూరు నగర మేయర్ స్రవంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచలనరసయ్య, రూరల్ కార్యదర్శి ఎ.దేశమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగస్తుల మాదిరిగానే మున్సిపల్ పారిశుధ్య కార్మికులను కూడా తమ సొంత ఫోన్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ముఖహాజరు వేసుకోవాలని చెప్పి ఉన్నారన్నారు. ఇప్పటికే శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు, వార్డు సెక్రటరీలు ముఖ హాజరు తీసుకుంటున్నారని తెలిపారు. పర్మినెంట్ ఉద్యోగుల మాదిరిగా కార్మికుల్ని కూడా యాప్ ద్వారా హాజరు వేసుకోవాల్సిందేనని చెప్పడం వలన ఎక్కువ మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని వివరించారు. అదేవిధంగా అమలు జరిగితే మున్సిపల్ పారిశుధ్య కార్మికుల జీతాలలో కోత పెట్టేదానికి, ఉద్యోగాలు తొలగించేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఆరోపించారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్న వారిలో అత్యధికులు నిరక్షరాస్యులు, స్మార్ట్‌ఫోన్ వాడే విధానం తెలియనివారేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యాప్ ద్వారా ముఖ హాజరు విరమించుకుని పాత పద్ధతిలోనే హాజరు వేయాలని డిమాండ్ చేశారు. సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, లోకేష్, చెన్నయ్య, రాజమ్మ, శైలజ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాలువ సమస్యను పరిష్కరించిన జడ్పి సిఇఒ



**కోవూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** కోవూరు మండలం ఇనమడుగు గ్రామానికి సంబందించి మనుహార్‌రెడ్డి అనే రైతు తన పొలంలో మురికినీరు వస్తున్నాయని స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. జిల్లా కలక్టర్ సూచనల మేరకు గురువారం జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి గురువారం ఇనమడుగు గ్రామానికి వచ్చి ఆమురికి కాలువ సమస్యను పరిశీలించారు. పంచాయితీకి సంబంధించిన మురికినీరు తాను బాగుచేస్తున్న పొలంలోకి వచ్చి తాము ఇబ్బంది పడుతున్నామని రైతు పేర్కున్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో సర్పంచ్‌తోను దీనికి సంబందించిన వివరాలను స్వీకరించారు. నివేదకను జిల్లా కలక్టర్ దృష్టికి తీసుకొని వెళతానని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీహరి, వార్డు సభ్యులు నందగోపాల్‌రెడ్డి ఉన్నారు.

## తెల్లరాయి తవ్వుతున్న జెసిబి స్వాధీనం



**చేజర్ల, ఫిబ్రవరి16ప్రభాతవార్త:** మండలంలోని వావిలేరులో అనధికారికంగా తెల్లరాయిని తవ్వుతున్న జెసిబిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని మైనింగ్ అధికారులకు అప్పగించారు. వావిలేరులో పేదలకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న పొలంలో భారీగా రాళ్ళను తవ్వుతున్న విషయాన్ని గుర్తించి అధికారులు జెసిబిని సీజ్ చేశారు. ఇటీవల కాలంలో మండలంలోని పలు ప్రాంతాల్లో తెల్లరాయిని అక్రమంగా తరలించి తీసుకెళుతున్న అధికారులు స్పందించడం లేదనే విమర్శలున్నాయి. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ సిబ్బంది జెసిబిని స్వాధీనం చేసుకున్నారు.

# ఘనంగా రాపూరమ్మ తల్లి కుంభాబిషేక మహోత్సవం





**రాపూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** రాపూరు గ్రామ దేవత అయిన శ్రీ రాపూరుమ్మ తల్లి దేవాలయ పున:ప్రతిష్టలో భాగంగా గురువారం కుంభాబిషేకం వైభవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలోని యాగశాలలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, ఆలయశిఖరంపై శ్రీ చక్ర శీతల మత్ర ప్రతిష్ట అనంతరం కళాశాలు అమ్మవారి ఆలయం పై వుంచి కళశ జలాలతో కళశాభిషేకం నిర్వహించారు. అనంతరం రత్నన్యాస కళాన్యాస అంగన్యాస హోమం నిర్వహించి, హోమ గుండంలో మహా పూర్ణాహుతిని సమర్పించారు. మద్యాహ్నం 12 గంటలకు మహాకుశ్మాండ బలి, ఛాయా దర్శనం, గోదర్శనం, కన్యాదర్శనం, మహా మంగళ నిరాజనం నిర్వహించి, అశేష భక్త జనులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించారు. సాయంత్రం 4.30 గంటలకు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. రాత్రి 7 గంటలకు అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా మేళతాళాలతో నిర్వహించారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆలయం కుంభాభిషేకం సందర్భంగా రాపూరు ఇన్‌చార్జ్ సిఐ రవినాయక్, ఎస్ఐ కాంతి కుమార్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బిట్రగుంట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బోగోలు మండలం జక్కేపల్లిగూడూరు రైతు భరోసా కేంద్రం నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం నాగులవరం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించే పరికరాలను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేలా వారికున్న సందేహాలపై అవగాహన కల్గించి సహకరించాలన్నారు. రైతులు కూడా దళారుల మాటల్ని నమ్మి మోసపోకుండా గిట్టుబాటు ధర కోసం ఆర్‌బికెలలో విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సాదనల మాధవ, సర్పంచ్‌లు ఉప్పాల మాచర్ల, బండ్ల సురేష్‌గౌడ్, వ్యవసాయ అసిస్టెంట్లు శ్రీవాణి, హరిణిలు పాల్గొన్నారు.

## ఈ 28 లోగా జనసేన సభ్యత్వం నమోదు చేసుకోవాలి




**బిట్రగుంట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పవన్‌కళ్యాణ్ అభిమానులు ఈ నెల 28లోగా పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె.నూరుద్దీన్ పేర్కొన్నారు. విశ్వనాధరావుపేట పంచాయతీలోని ఇబ్రహీంపేటలో గురువారం జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వారు ప్రారంభించారు. క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్న ఏకైక పార్టీ జనసేన అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గంగపట్ల సురేష్, కావలి పట్టణ నాయకులు శివశంకర్, వెంకట నారాయణ, జక్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సదస్సును విజయవంతం చేయండి



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** 18వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న ఏనుగు సుందరరామిరెడ్డి ఆడిటోరియంలో నెల్లూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సదస్సు జరుగుతుందని ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బద్దెపూడి రవీంద్ర, జనరల్ సెక్రటరీ జెల్లి పద్మాకర్ సంయుక్తంగా తెలిపారు. గురువారం సాయంత్రం నెల్లూరులోని ప్రెస్‌క్లబ్‌లో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమావేశంలో ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్, సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పలు అంశాలపై చర్చించడం జరుగుతుందని చెప్పారు. తమఅసోసియేషన్ న్యాయవవాదులకు మార్కెట్ ధరకు ప్రభుత్వం ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరడం జరుగుతుందన్నారు. తమ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బార్ కౌన్సిల్ సభ్యులకు ఘనంగా సన్మానం చేయడంతో పాటు మరికొంతమంది సీనియర్ ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులకు కూడా ఘనంగా సన్మానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు ఎన్.వెంకయ్య, భాస్కర్, షేక్ కరిముల్లా, సద్విన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ బొమ్మను ముద్రించడం హర్షణీయం



**నెల్లూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం** నందమూరి.తారకరామారావు పేరు మీద రూ.100 నాణెంపై ఆయన చిత్రాన్ని వేయాలని కేంద్ర ప్రభుత్వానికి మాజీమంత్రి పురంధ్రేశ్వరీ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని కోరడం ఎంతో హర్షించదగ్గ విషయమని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం నగరంలోని సంతపేట, గుప్తాపార్కు సమీపంలో ఉన్న టీడీపీ కార్యాలయంలో ధర్మవరం.సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ ధర్మవరం.సుజాతరావుతో కలిసి రూ.100 వెండి నాణెం తయారుపై పోస్టర్ల ద్వారా భారత ప్రభుత్వానికి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టుకి 26వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పురంధ్రేశ్వరి ఎన్టీఆర్ ముద్రించాలని కోరడం తమకు చెప్పలేనంత ఆనందాన్ని ఇచ్చిందన్నారు. కేంద్రం ఆ నిర్ణయాన్ని తీసుకోవడం కూడా ఎంతో ఆనందాయకమన్నారు. తెలుగు ప్రజలకు ఇది గర్వకారణమన్నారు. ఎన్టీఆర్ ఆశయ స్ఫూర్తిగా మానవసేవే పునాదిగా 1997లో ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించడం జరిగిందన్నారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్‌కుమార్, కేసీ.భాస్కర్, సరోజనమ్మ, ఈస్వరీభాయి, జి.నాగార్జున, వీరమల్లు.చంద్ర, ఆనంద్, అద్దంకి.చంద్రశేఖర్, పి.రమేష్, సిద్ధకళాచారి, కె.సుధాకర్, శ్రీమంతుల.సుబ్బారావు. కె.రాజ, కె.ప్రకాష్, మన్నార్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నేత జన్మదిన వేడుకలు



**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని ఖాజనగర్‌లో టిడిపి, మైనార్టీనాయకులు షేక్ రహమత్ భాషా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి పెద్దఎత్తున బాణా సంచిని కాల్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న నెల్లూరు టిడిపి నాయకులు జాపర్ మొహ్మద్‌లీ మాట్లాడుతు రహమత్‌భాషాజన్మదినంలో పాల్గోనడం సంతోషంగా ఉందని అన్నారు. 2024లోటిడిపి ఘన విజయం సాధించడం తథ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు వింజం మహేష్‌నాయుడు, మైనార్టీ నాయకులు షేక్ అక్తర్, షబ్బీర్, సుభానీ, సర్దార్, సందానీ, ఇలియాజ్, కబీర్, షబ్బీర్, సందాని, హుస్మాన్, షఫి, సర్దార్, ఫయాజ్, నజీర్ తదితరులు పాల్గోన్నారు.

## ఊటుకూరులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమం



వింజమూరు, ఫిబ్రవరి16ప్రభాతవార్త: వింజమూరు మండలం ఊటుకూరు గ్రామంలో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో 'ఇదేంఖర్మరాష్ట్రానికి' కార్యక్రమాన్ని మండల పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా రాష్ట్ర నాయకులు చెంచలబాబు యాదవ్ హాజరయ్యారు. ఊటుకూరు పంచాయతీలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రస్తుత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు . వైఎస్ఆర్‌సిపి హయాంలో కూలి పనికి వెళ్ళే వారికి కూడా ఇబ్బందులు తప్పడం లేదన్నారు. టిడిపి యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన లభిస్తుండడంతో అది చూసి ఓర్వలేక వైసిపి ప్రభుత్వం లోకేష్ పాదయాత్రపై విమర్శలు చేస్తున్నా రన్నారు. రాష్ట్రం వైసిపి హయాంలో అభివృద్ధి చెందడంలో విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కడానికి మాత్రమే పనిచేస్తూ అభివృద్ధిని మరిచాడన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. తిరిగి రాష్ట్రాన్ని కాపాడగలిగే సమర్ధ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనన్నారు. రానున్న ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా బొల్లినేని వెంకటరామారావును , ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును ప్రజలందరూ దీవించాలన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు దంతులూరి వెంకటేశ్వర్లు, నాయకులు నరసారెడ్డి, నాగిరెడ్డి, చల్లా శ్రీనివాసులుయాదవ్, నాగభూషణం, రత్నం, ఆరికొండ శ్రీనివాసులు, మహేంద్ర, ప్రసాద్, వాసు నా యుడు, బి.రమణయ్య, వై.శ్రీనివాసులునా యుడు, ఏరుకలనాయుడు, రామ్మోహన్, అంకిపెద్దబ్బాయి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Notice is hereby given to the public at large that our client by name Smt. Posina Subbaratnamma, W/o Late Venkaiah, R/o Aliguntapalem (Vi), Sarvayapalem Panchayathi, Kavali Mandal, S.P.S.R.Nellore District filed a suit in O.S.No.270/2021 against 1) Smt. Pyda Lakshmi Rajyam, W/o Late Venkata Narayana, 2) Pyda Veerendra, S/o Late Venkata Narayana and Pyda Supraja, D/o Late Venkata Narayana, on the file of the Hon'ble Principal Junior Civil Judge, Kavali seeking for specific performance of agreement of sale dt:25-06-2021 and also for consequential permanent injunction in respect of the below mentioned property and our client also filed an application I.A.No.405/2021 in O.S.No.270/2021 in that said suit seeking for temporary injunction restraining the said 1) Smt. Pyda Lakshmi Rajyam, 2) Pyda Veerendra, and Pyda Supraja from alienating the below mentioned property to the 3rd parties till the disposal of the main suit and the said Hon'ble Principal Junior Civil Judge, Kavali also granted interim order in favour of our client on 30-9-2021 and the said order in force. Our client reliably came to learn that by suppressing the said prohibitory orders dt :30-09-2021 passed by the Hon'ble Principal Junior Civil Judge, Kavali, the said 1) Smt Pyda Lakshmi Rajyam, 2) Pyda Veerendra, and 3) Pyda Supraja have been trying to alienate the below mentioned property to the 3rd parties. Hence if anybody entered into the registered transaction with the said Smt. Pyda Lakshmi Rajyam, 2) Pyda Veerendra and Pyda Supraja in respect of below mentioned property and the said transaction is not valid under Law and the same is not bind upon our client. If anybody purchased the below mentioned property by violating the order of the Hon'ble Principal Junior Civil Judge, Kavali in I.A.No.405/2021 in O.S.No.270/2021, our client will be take appropriate legal steps against them and they will be liable to punish under Law in Civil and Criminal sides.

**SCHEDULE**

S.P.S.R., Nellore District Registration-Kavali Sub-Registration-Kavali Mandal -Sarvayapalem Village and Panchayat Area-Kavali Bit-1 Village Majara-Sarvayapalem Village-an extent of Ac.0.39 cents of wet land out of Ac.1.50 cents Comprised in Survey No.389-3B in Patta No.2234 within the following boundaries.
**East :** Land of Thulluru Sanyasi;
**South :** Land sold by Issarapu Ramanaiah to others.
**West :** Land sold by Oda Yanadi to others.
**North :** Irrigation Channel (Parudala Kaluva)

- **M. Suresh Kumar**, Advocate, Kavali, SPSR Nellore Dist.

## మహాశివరాత్రి పండుగకు అన్నీ ఏర్పాట్లు సిద్ధం

**ఉలవపాడు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలంలోని మన్నేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ అమర లింగేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా శనివారం తెల్లవారు జాము నుండే స్వామివారికి అలంకారాలు, ప్రత్యేక పూజలు, లింగోద్భవ అభిషేకాలు జరుగును. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## సమర్ధవంతగా పరిక్షలు నిర్వహించాలి



**కోవూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** జిల్లాలోని 16 పరీక్షకేంద్రాలలో ఈనెల 19 నిర్వహిస్తున్న ఎస్ఐ వ్రాత పరీక్షకు సంబందించిన పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేలా పరీక్షల అధికారులు ప్రత్యేక చొరవ తీసు కోవాలని పరీక్షల చీఫ్ కన్వీనర్‌గీతాంజిలి కళాశాల ప్రిన్సిఫల్ కె.సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోనిగీతాంజలి కళాశాలలో గురువారం పరీక్షల ఇన్విజ్‌లేటర్లు చీఫ్ సూపర్నెట్‌తో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మొత్తం ఈ పరీక్షలకు 7835 మంది అభ్య ర్ధులు ఈ పరీక్షలకు హాజరౌతున్నారని అన్నారు. దీనికి సంబంధించి ఆయా పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో 16 పరీక్షకేంద్రాలకు సంబంధించిన చీఫ్ సూపరెన్టెంట్‌లు, ఇన్వెజలేటర్లు పాల్గోన్నారు.

## రాష్ట్రానికి ఇదేం ఖర్మ



**ఉదయగిరి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** ఇదే ఖర్మం మన రాష్ట్రానికి అనే నినాదంతో మొదలు పెట్టిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఉదయగిరి మండల వెంగళరావునగర్ పంచాయితీలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గోన్నన చెంచలబాబుయాదవ్ మండల కన్వీనర్ బయ్యన్నతో కలిసి వెంగళరావునగర్ గ్రామంలో పలు ఇండ్లను సందర్శించడం జరిగినది ఈ సందర్బంగా గ్రామంలోని కొందరు మహిళలు ఈ ప్రభుత్వంలో చాలా ఇబ్బంది పడుతున్నామని ఆయన దృష్టికి తేవడం జరిగింది. మండల కన్వీనర్ బయ్యన్న మాట్లాడుతు ప్రతి ఒక్కరు చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని జగన్ ప్రభుత్వంతో విసిగి పోయారని తెలిపారు. ఈకార్యక్రమంలో వెంగళరావునగర్ మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు.

## కందుకూరు కోర్టు ప్రాంగణంలో సీనియర్ న్యాయవాది 20వ వర్ధంతి కార్యక్రమం



**కందుకూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త** కందుకూరు కోర్టు ప్రాంగణంలో గురువారం సీనియర్ న్యాయవాది వలేటి తిరుపతినాయుడు 20వర్ధంతి వేడుకలునిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలేటి శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి ఎన్.విజయ్‌బాబు, అడిషనల్ సివిల్ జడ్జి పూర్ణిమాదేవితో పాటు సీనియర్, జూనియర్‌న్యాయవాదులు ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. వలేటి తిరుపతినాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడంజరిగింది.

## రాపూరులో విజయవంతంగా ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌లు



**రాపూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** రాపూరులోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో విజయవంతంగా ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌లు నిర్వ హిస్తున్నట్లు ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారిణి డాక్టర్ పద్మావతి తెలిపారు. గురువారం ఆమె జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ చిగురుపాటి ప్రసన్నకు ట్యూ బెక్టమి(ఫ్యామిలీ ప్లానింగ్) ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రాపూరు గర్భిణీలకు కావలసిన అన్ని వైద్యపరిక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు అవసరమైన వారికి సిజేరియన్‌లు కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌లుకూడా నిపుణులైన వైద్యులు నిర్వ హిస్తున్నారన్నారు. ఈ నెలలో ఇప్పటికే 20కి పైగా ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌లు నిర్వహించినట్లు తెలి పారు. మారుమూల ప్రాంతమైన ఈప్రాంత వాసులు ఆసుపత్రిలో వైద్య సేవలను పొందాలని ఆమె కోరారు.

**ఆసుపత్రిలో వైద్య సేవలు భేష్** రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు బాగున్నాయని జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ వైస్ ఛైర్మన్ చిగురుపాటిప్రసన్న తెలిపారు. గురువారం ఆమె రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారు. ఇక్కడ వున్న వైద్యులు, సిబ్బంది రోగులను వారి కుటుంబ సభ్యుల వలే చూసుకుంటూ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గత నెలలో తనకు ఈ ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ కాన్పు జరిగినట్లు తెలిపారు.

## కోనలో నృసింహుని శాశ్వత అన్నదానానికి రూ.1.00,116 లు



**పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి 16 ప్రబాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి శాశ్వత అన్నదానానికిగురువారం రూ. 1,00,116 విరాళాన్ని భక్తులు ఆందజేశారు. తిరుపతి జిల్లా, వెంకటగిరి మండలం, ఎన్‌జిఓ కాలనీకి చెందిన గోలా పెంచలయ్య, సులోచన దంపతులు ఈ మొత్తాన్ని ఆలయ అధికారులకు ఆందజేశారు. స్వామి వారి నిత్యాన్నధానానికివిరాళం అందజేసిన భక్తులకు, స్వామి వారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని సిబ్బంది ఆందజేశారు.

## వైభవంగా పార్వతీ పరమేశ్వరులకు పూజలు



**సీతారామపురం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సీతారామపురం పడమటి వీధిలోని పురాతన శివాలయాన్ని మరమ్మత్తులు చేసి గోపుర నూతన నవగ్రహస్థాపన, పార్వతీ పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్టశివాలయం పునర్నిర్మాణం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈపూజాకార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఎన్‌డియు ప్రధాన కార్యదర్శి అప్పణ ఏడుకొండలు కుటుంబసమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి కత్తి నరసింహారెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందాలని పార్వతీ పరమేశ్వరులకు సంకల్పం పెట్టినట్లు తెలిపారు. నరసింహారెడ్డి పార్వతీ పరమేశ్వరుల కృఫతో తప్పక విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కార్మికుల ఫేస్ యాప్‌ను రద్దు చేయాలి



**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కార్మికుల ముఖ యాప్ (ఫేస్‌యాప్)ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కావలి మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాసులును నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐటియు యూనియన్ గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, యూనియన్ అధ్యక్షులు తురక శీనయ్య, కార్యదర్శి బిడదల మహేష్, నాయకులు ఒంగోలు రమేష్, పరుసు జేమ్స్, కావలి ఏసు, పాముల శీనయ్య, శెట్టిపల్లి హైమావతి, జలదంకి బాబు, శివకోటయ్య, ఎన్.క్రాంతి తదితరులు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు ఎక్కువ మంది చదువులేని వారన్నారు. అలాంటి కార్మికులను స్మార్ట్ ఫోన్లను వాడి ముఖ యాప్ ద్వారా మస్టర్ వేసుకోవడం అసాధ్యమన్నారు. దీనివల్ల కార్మికులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆలోచనలను విరమించుకొని కార్మికులకు ఇచ్చిన పర్మినెంట్ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కావలి ఎమ్మెల్యేను సత్కరించిన ముస్లిం పెద్దలు



**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కావలి ముస్లిం పెద్దలు, ముస్లింలు ఘనంగా సత్కరించారు. గురువారం ఎమ్మెల్యే నివాసానికి ముస్లింలు వెళ్లి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 11,12 తేదిలలో కావలి పట్టణ మినీ స్టేడియంలో జిల్లా స్థాయిలో ముస్లింలకు సంబంధించిన ఇజ్తిమా విజయవంతం కావడం పట్ల ఎమ్మెల్యే సహకారానికి ధన్యవాదాలు చెబుతున్నామని ముస్లిం నాయకులు కిర్మాణి తెలిపారు. ముస్లింల కార్యక్రమానికి మినీ స్టేడియంను శుభ్రం చేయించి విద్యుత్, తాగునీటి సౌకర్యాలు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కల్పించారన్నారు. ఆయన ఇచ్చిన ప్రోత్సా హాన్ని మరిచేది లేదన్నారు. ఆయనకు అండగా వుంటామన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ముస్లింల కార్యక్రమం నిర్వహించేందుకు తన దగ్గరకు వచ్చారన్నారు. మున్సిపాల్టీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. జిల్లా స్థాయి సమావేశాలు కావలిలో నిర్వహించడం విజయవంతం కావడం తనకెంతో సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, షాహుల్ హమీద్, కనపర్తి రాజశేఖర్, కనమర్లపూడి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి అన్న ప్రసాదానికి రూ. 2 లక్షల విరాళం



**పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి శాశ్వత అన్నదానానికిగురువారం రూ. 2,00,000ల విరాళాన్ని భక్తులు ఆందజేశారు. హైదరాబాదులోని కంబాల కుంటకు చెందిన బండ్లనరసయ్య, ఆయన ధర్మపత్ని కాంతమ్మ దంపతులు ఈ మొత్తాన్ని ఆలయ అధికారులకు ఆందజేశారు. స్వామి వారి నిత్యాన్నధానానికి విరాళం అందజేసిన భక్తులకు, స్వామి వారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని సిబ్బంది ఆందజేశారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న బిటి రోడ్లు




**బిట్రగుంట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మార్చి 2 నుండా 8వ తేది వరకు అత్యంత వైభవంగా నిర్వహించబోయే బ్రహ్మోత్సవాలకు సంబంధించి బోగోలు-కొండబిట్రగుంట, కొండబిట్రగుంట-ముంగమూరు రోడ్డు వరకు గల బిటి రోడ్డుకు ఇరువైపుల ముళ్లపొదల్ని శుభ్రం చేసే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని రోడ్డుకు ఇరువైపుల శుభ్రం చేసి లెవలింగ్ చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. రోడ్డుకు ఇరువైపుల దట్టంగా ముళ్ల పొదల వల్ల ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు వివరించారు. ఇదిలావుండగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి బుధవారం రాత్రి ఆలయ ధర్మకర్తల మండలితో, వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 25వ తేది లోగా ఉత్సవాలకు సంబంధించి వివిధ శాఖల ఆధీనంలో వున్న పనులను యుద్ధప్రాతిపదికపై పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులు దేవాదాయ శాఖతో సమన్వయం చేసుకొని గ్రామస్తుల సూచనల మేరకు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ బీద



**నెల్లూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం** తిరుపతి జిల్లా కేవిబి పురం మండలం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా.లోకేష నారా.లోకేష్‌తోపాటు తాను సైతం అంటూ చేయి చేయి పట్టుకుని పాదయాత్రలో బీద.రవిచంద్ర పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** కోవూరు మండల పరిషత్ ఉపాధ్యాక్షులు ఎస్ నరసింహులురెడ్డి తమ్ముడు కుమారుడు వివాహం గురువారంకోవూరులోని కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా వదువరూలను కోవూరు ఎమే మ్మల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర వ్యవసాయసలహామండలి సభ్యులు దొడ్డంరెడ్డి నిరజంన్‌బాబురెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వీరిచలపతిరావు, పడుగుపాడు సొసైటీఅద్యక్షులు మల్లికార్జునరెడ్డి, మండల వ్యవసాయసలహామండలి అద్యక్షు లుహరి ప్రసాద్‌రెడ్డి, ఎంపిపి పార్వతీ, జడ్‌పిటిసి సభ్యురాలు శ్రీలత, మాజీ సిడిసిచైర మ్న్ సుబ్బారెడ్డి ఉన్నారు.

## సమర్దతకు నిర్వచనం ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** సమర్దతకు నిర్వచనం కోవూరు శానస భ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అని వైసిపి దళిత విభాగం నాయ కులు పర్రిబాబు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గడగ దపకు కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమా ర్‌రె డ్డి జిల్లాలోనే అగ్రస్దానంలో ఉండడం గర్వించదగ్గ విషయమని అన్నా రు. అలాగే ఎన్‌ఎస్‌ఆర్ ట్రస్టు పేరుతో ఆయన చేస్తున చేస్తున దానధర్మాలు అబి .నందనీయమని కొనియాడారు. గడగడపకు వెల్లి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమపథకాలు వివరిస్తు వారి సమస్యలు తెలుసుకుంటు ప్రజల సమ్యలు అక్కడిక్కడే పరిష్కరించే ఆదర్శ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అని అన్నారు. 2024లో ఆయన ఘన విజయం సాధించడం తద్యమని చెప్పారు. ఆపదలో ఉన్న అనేక మందికి ముఖ్యమంత్రి సహాయనిధితోపాటు, తమ తండ్రి దివంగతనేత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు పేరుతో చేస్తున్న దానధర్మాలు అద్బుతమని కొనియాడారు.



## గండిపాళెం ప్రాజక్టుపై హోమపూజ

**ఉదయగిరి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెం ప్రాజక్టు మీద శివరాత్రి ఉత్సవాలలో భాగంగా హోమ పూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గండిపాళెంలోని ప్రజలు, పెద్దఎత్తున తరలివచ్చారు. ఈకార్యక్రమం నిర్విరామంగా మూడు రోజులు పాటు జరుగుతుందని తెలిపారు. ఆలయ అర్చకులు మాట్లాడుతు ఈ మహాశివరాత్రి చాలా విశేషమైనదని శనిత్రయోదశితో కూడిన మహాశివరాత్రి అని ఈ కలయిక 12 పుష్కరాలకు ఒక్కసారి మాత్రమే ఏర్పడుతుందని ఇది ఒక అద్బుతమని తెలిపారు. ఇది మన తరానికి రావడం మన అదృష్టమని కావున ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో శివరాత్రి కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈకార్యక్రమానికి లైటింగ్‌ను గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి దాతగా వ్యవహారించారు. శివరాత్రి పర్వదినాన జరిగే కార్యక్రమాలకు గండిపాలెం యూత్ లీడర్‌సాయి, సుదాకర్, మాదవ్, తదితరులు ముందుండి ఈకార్యక్రమాన్ని విజయవంతంగా జరిపేవిధనంలో తమ కృషి ఖచ్చితంగా ఉంటుందని వారు తెలిపారు. శివరాత్రి సందర్బంగా హోమం నిర్వహించుటుకు గండిపాళెంలోని రెడ్డిబత్తిన వెంకటేశ్వర్లు దంపతులు, గురుమూర్తి దంపతులు, అడుసుమల్లి వెంకటేశ్వర్లు దంపతులు ,రెడ్డిబత్తిన రత్తయ్య దంపతులు కంకణాలు దరించి హోమంలో పాల్గోన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరిస్తాం

**కలువాయి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** ప్రాధన్యాత క్రమంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామనికృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి కల్పలతారెడ్డి తెలిపారు. ఎంఎల్‌సితూర్పు రాయలసీమ నియోజకర్గ ఉపాధ్యాయ అభ్యర్ధి చంద్రశేఖర్‌రెడ్డి గెలుపుకు ఉపాద్యాయులుకృషి చేయాలని గురువారం కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డితో మండలంలో ఉపాధ్యాయునిలతో మాట్లాడారు. ఈ సందర్బంగా మండలంలోని కుల్లూరు జడ్‌పి పాఠశాల కశాశాల ఉపాధ్యాయులన్ని చీపినాపి

## మన సత్తా ఏమిటో చూపించాలి



**నెల్లూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకతతో ఉందో, దానిని చూపేందుకు సమయం ఆసన్నమౌతోందని, మన సత్తా ఏంటో పూర్తిస్థాయిలో వైసీపీ జగన్‌కి తెలియచేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలు సూచించారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేసి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌ని గెలిపించాలన్నారు. రాబోయేది టీడీపీయేనని కార్యకర్తలందరూ ఇప్పటి నుండే రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు అతి తక్కువ సమయం ఉందని, ప్రతి ఒక్క ఓటు కీలకమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక యువత భవిష్యత్తు అంధకారంలో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. యువత గొంతు వినపడాలంటే కంచర్లను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాదయాత్రను చూసి వైకాపాకి వెన్నులో వణుకుపుడుతోందని, అందువలన లోకేష్‌పై పిచ్చి పిచ్చి ప్రేలాపలు పేలుతున్నారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర నాయకులు జడ్.శివప్రసాద్, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ.విజేతరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక.అనూరాధ, పిట్టి.సత్యనాగేశ్వరరావు, కప్పిర.శ్రీనివాసులురెడ్డి, జహీర్, షరీఫ్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధుల తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు కృషి చేద్దాం



**కావలి రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** విద్యార్థులకు క్రమశిక్షణ, అంకితభావంతో విద్యనందించి రాబోవు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థుల తల్లిదండ్రులు కన్నకలలు సాకారం చేసేందుకు అందరూ సమిష్టి కృషి చేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారిణి యం.రమాదేవి హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు తెలియజేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు గురువారం కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నందు కావలి సహాయ సాంఘిక సంక్షేమాధికారి కె.పెంచలయ్య ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్రేరణ, పునఃశ్చరణ తరగతులు కావలి డివిజన్ పరిధిలోని సాంఘిక సంక్షేమ వెల్ఫేర్ అధికారులకు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారిణి యం.రమాదేవి, జవహర్ భారతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యం నాయుడులు ముఖ్యఅతిథులుగా పాల్గొని తగిన సలహాలు, సూచనలు అందజేశారు. విద్యార్థులు వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకునేందుకు, 10వ తరగతిలో ఉత్తీర్ణత అయ్యేందుకు సూచనలు ఇచ్చారు. హాస్టల్ వెల్ఫేర్ అధికారులు విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని 10వ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత అయ్యేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ సాంఘిక సంక్షేమ అధికారులు యం.అనిత, డి.మంజుల, కృష్ణమోహన్, ఉమాశంకర్, కొండయ్య, డి.వి.ప్రసన్నదేవి, మాల్యాద్రి, నాగరమేష్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల కబడ్డీ విజేతలు ఎపి మోడల్‌స్కూల్



వింజమూరు, ఫిబ్రవరి16ప్రభాతవార్త: వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో ఉదయగిరి నియోజకవర్గ స్థాయి 98గ్రిగ్ మెమోరియల్ టోర్నమెంట్ సీనియర్, జూనియర్ బాలికల కబడ్డీ విభాగంలో కలిగిరి ఎపి మోడల్‌స్కూల్ విద్యార్థులు విజేతగా నిలిచారు. విజేతలైన విద్యార్థులను పిడి కర్నాటి చినవెంగళరావ్ ,స్కూల్ ప్రిన్స్‌పాల్ అన్నం శ్రీనివాసులు అభినందించారు. విద్యార్థులు కబడ్డీ పోటీల్లో రాణించేందుకు ప్రత్యేక సహాయకురాలిగా వ్యవహరించిన హిందీఉపాధ్యాయురాలు సంధ్యశ్రీ, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్‌కు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం

**చేజర్ల, ఫిబ్రవరి16ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని కృష్ణ, గుంటూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆమె చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి ఉన్నతపాఠశాల అంబేద్కర్ గురుకుల పాఠశాల, చేజర్ల, తూర్పుకంభంపాడు ఉన్నతపాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తూర్పు రాయలసీమ రేసులో ఉన్న పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాలని ఆమె కోరారు. కెజిబివిలోని సిఆర్‌టి లకు 23శాతం జీతాలు పెంచామన్నారు .కాంట్రాక్ట్ లెక్చరర్‌లకు 10 నెలల నుంచి 12నెలలు జీతం చెల్లించేలా చేశామన్నారు. తాను ఎమ్మెల్సీగా విజయం సాధించి 2సంవత్సరాలు కాకపోయినప్పటికీ మానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ వచ్చామన్నారు. 98క్వాలిఫైడ్ టీచర్లకు త్వరలో పోస్టింగ్స్ ఇస్తామన్నారు. సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి పరిష్కరిస్తామన్నారు. చాలా పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధిస్తున్నారని , ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు ఉన్నందువలనే పాఠశాల అడ్మిషన్లు కూడా పెరిగాయన్నారు . తాను ఎమ్మెల్సీగా ఎన్నికైనప్పటి నుండి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నా మన్నారు. విద్యారంగంలో అనుభవం ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కి ఎమ్మెల్సీ ఓటును ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామన్నారు. నాన్‌టీచింగ్ కూడా రేషన్‌లైజేషన్ చేపట్టి ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్నారు .ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థికపరమైన విషయాలను కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు. చేజర్ల ఉన్నతపాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఆహారపదార్థాల నాణ్యతను గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని సమస్యలపై విద్యార్థులతో చర్చించారు. 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని వారి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన 'పురోగామి ' కార్యక్రమంలో విద్యార్థులు చక్కగా ప్రిపేరై 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై అవగాహన కలిగి ఉన్న వ్యక్తి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శాసన మండలిలో తనతోపాటు ఉపాధ్యాయ సమస్యలపై గళం వినిపించేందుకు చంద్రశేఖర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా ఎంపిక చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఈకార్యక్రమంలో కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ రాణా, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** కావలి పట్టణ సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో మద్దూరుపాడు వెంకటేష్ జ్ఞాపకార్ధకంగా గురువారం పట్టణంలోని కాలేరిగుంట, బాలకృష్ణారెడ్డినగర్‌లోని గిరిజనులు వంద మందికి ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. నిరుపేదలకు ఆకలి తీర్చిన దాతలు శ్రీనివాసులు, రాజేశ్వరి దంపతులకు సంయుక్త సేవా సంస్థ సురేంద్ర ధన్యవాదాలు తెలిపారు.

## అందరిని ఆకట్టుకున్న శాస్త్రీయ జానపద నృత్య పోటీలు



**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కావలి రెడ్‌క్రాస్ భవనంలో గురువారం శాస్త్రీయ జానపద నృత్య పోటీలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ పోటీలలో 30 పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటిచెప్పారు. విద్యార్థుల వేషదారణ, అభినయం, హావభావాలను బట్టి న్యాయనిర్ణేతలు నాట్యాచార్య యం.ఉమామహేశ్వరరావు, సంస్కృతి సంస్థ నిర్వాహకుడు యం.చంద్రశేఖర్‌లు విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీల కార్యక్రమంలో జెవివి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, కార్యదర్శి జి.హరనాథ్, జాయింట్ సెక్రటరీ ఖాదర్‌బాషా, ఉపాధ్యక్షులు కె.నారాయణ, కార్యవర్గ సభ్యులు చాకలకొండ శారద, జాన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కావలమ్మ చెరువు కబ్జా...అక్రమ లేఅవుట్లు



**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** మన పూర్వికులు ముందు తరాల వారి అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన వరాలు చెరువులు, కుంటలు అని వాటిని యథేచ్ఛగా కబ్జాలు చేస్తూ అక్రమ లేఅవుట్లు వేస్తున్నారని బలిజ, కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నేత తోట వెంకట శేషయ్య ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం కావలి జనసేన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక పక్క ప్రభుత్వం అప్పుల ఊబిలో చిక్కుకొని అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇవ్వలేక దివాలా తీసిందన్నారు. మరో పక్క కోట్లాది రూపాయలు విలువ చేసే చెరువులు, గుంటలు వైసిపి నాయకులు కబ్జా చేసి అక్రమంగా లేఅవుట్లు వేసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ కోట్లు గడిస్తున్నారని దుయ్యబట్టారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 6వ వార్డులో వున్న వెంగాయగారిపాళెంను ఆనుకొని వున్న కావలమ్మ చెరువు సర్వే నెం.345లో 10.99 ఎకరాలను కావలి వైసిపి నాయకులు కబ్జా చేసి భారీ వాహనాలతో మట్టి తోలి చదును చేసి మధ్యలో గోడ కట్టి ప్లాట్లు అమ్మకానికి సిద్ధం చేశారన్నారు. ఇంత యథేచ్ఛగా కావలమ్మ చెరువు కబ్జాకు గురైతే ప్రజల డబ్బుతో జీతాలు తీసుకుంటూ కుటుంబాలు పోషించుకుంటున్న అధికారులు బాధ్యతారాహిత్యంగా వుండటాన్ని ప్రజలు ఛీకొడుతున్నారన్నారు. బాధ్యతతో ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అక్రమ లేఅవుట్లదారులతో చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టడం క్షమించరాని నేరమన్నారు. రాజకీయ నాయకులు అధికారులను తన అవినీతి అక్రమాలకు ఉపయోగించుకుంటూ ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారన్నారు. అవినీతి తీవ్ర స్థాయికి చేరి ప్రజలు ఛీకొడుతుంటే ఆ అవినీతి అక్రమాలను అధికారుల మీద వేసి చాకచక్యంగా బలవంతపు బదిలీ చేయిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అందుకు కావలి మున్సిపల్ కమిషనర్ బదిలీ ఒక్క ఉదాహారణ అన్నారు. కావలి పట్టణ జనాభా రోజురోజుకు పెరుగుతుందన్నారు. ఎండాకాలం బావులు, బోర్లలోని నీరు అడుగంటిపోవడంతో నీటి కొరతను ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కావలమ్మ చెరువును సర్వే చేయించి హద్దులతో కంచెను ఏర్పాటు చేయాలన్నారు. ఈ చెరువును మరలా పూర్వ వైభవానికి తీసుకువస్తే వేసవి కాలంలో నీటి కొరత కొంతైనా తగ్గుతుందన్నారు. ప్రజా అవసరాలకు మట్టిని ఉచితంగా అందజేస్తే చెరువు అనతికాలంలోనే రూపుదిద్దుకొని ప్రజా అవసరాలకు వస్తుందని తోట వెంకట శేషయ్య తెలిపారు.

## మహీంద్రా ఎంప్లస్ మోగా సర్వీసు క్యాంపును సద్వినియోగం చేసుకోండి




**నెల్లూరు, ఫిబ్రవరి16 ప్రభాతవార్త- విద్య** మహీంద్రా వాహనాల వినియో గదారుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న ఎంప్లస్ మోగా సర్వీసు క్యాంపును అందరూ సద్వినియోగం చేసుకో వా లని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఆర్‌కె.యతిరాజ్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక అయ్యప్పగుడిసెంటర్‌లోని మహీం ద్రా షోరూం శ్రీ బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇం డ్రస్టీస్ లో సర్వీస్ క్యాంప్ ప్రారంబోత్సవంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతు వాహనదారులు రోడ్డు నియ మాలు పాటిచటంతో పాటూ వారి వారి హాహనాలను విదిగా సరైన సమయానికి సర్వీసులు చేయించుకో వాలని సూచించారు. తద్వారా ప్రమాదాల శాతాన్ని నివారించవచ్చన్నారు. అనంతరం బాలాజీ ఎజన్సీఅండ్ ఇండ్రస్టీస్ మానేజింగ్ పాట్నర్స్ అనుమకొండ రవీంద్రనాద్, అనుమకొండ నరేంద్ర నాద్‌లు మాట్లాడుతు ప్రతి ఏటా అత్యంత తక్కువ ధరలతో మోగా సర్వీసు క్యాంపులో వాహనాలకు సర్వీసు చేయటం జరుగుతుందన్నారు. ఇందులోభాగంగా ఈ ఏడాది ఫిబ్రవరి 16నుండి 11 రోజులపాటూ సర్వీసు క్యాంపును నిర్వహి స్తున్నామన్నారు. ఈ సర్వీసుక్యాంప్‌లో ఉత్తమమైన టెక్నీషియన్‌లతో వాహనాన్ని రిపేరు చేయించటం జరుగుతుందన్నారు. అలాగే స్పేర్‌పార్ట్స్, లేబర్ తదితర వాటిపై రాయితీలను ఇవ్వనున్నామన్నారు. మరిన్ని వివరాలకు 924700010 నెంబర్ కు కాల్‌చేయ్యాలని వారు కోరారు. సర్వీసు క్యాంపును జిల్లా వాసులు ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాడీషాప్ మేనేజర్ రాజు, సిఆర్‌ఎం శరణ్య, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ ఆలయంలో షీల్డ్ టెంటర్లు



**బుచ్చి ఫిబ్రవరి 16ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడ దేవస్దానంలో గురవారం ఉదయం 2023-24 ఆర్దికసంవత్సరానికి సంబంధించి షీల్డ్ టెండర్ బహిరంవేలం నిర్వహించారు. కొబ్బరి చిప్పలు గత సంవత్సరం14,01,00 కాగా ఈ సంవత్సరం17,30,000కు పాట పోయిందని తెలిపారు. అలాగే వస్త్రములు, చాపలు, పీటలు, ఖాళీనూనెడబ్బాలు, ప్లంబింగ్ సామను, శేషవ స్త్రాలు, అరిటాకులు, కరెంటు సామన్లకు షీల్ట్ టెంటర్లు నిర్వహించారు. ఈకార్యక్రమంలో చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ జొల్లు వెంకటసుబ్బయ్య, దేవాదాయ ధర్మాదాయశాఖ అదికారి రాజు తదితరులు పాల్గోన్నారు.